# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **బంధం** | అర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **ఐసిసియు** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | **శీలమా అది ఏమి?** | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | **ఘోష** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | **శంఖారావం** | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | **వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 44. | **తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | **నాకూ విశ్రాంతి కావాలి!** | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 46. | **మీరు దొంగ కాదా మాస్టారూ!** | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | **ముళ్ళ కుర్చీలు** | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 48. | **బై...బై... పోలోనియా!** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 50. | **సైన్సు నడిచిన బాట** *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# శ్రీ త్యాగరాయ గానసభ
# రచన ఇంటింటి పత్రిక

సంయుక్త ఆధ్వర్యంలో

# రాచకొండ రచనా పురస్కారం
# 2008

కళా సుబ్బారావు కళావేదిక
శ్రీ త్యాగరాయ గానసభ
అశోక్ నగర్, హైదరాబాద్.

**తేది : 3 ఆగస్టు 2006 : ఆదివారం**
**సమయం : ఠంఛనుగా సా॥ 6.30 నుండి 8.30వరకు**

అధ్యక్షులు : శ్రీ కాళీపట్నం రామారావు

ప్రత్యేక ఆహ్వానితులు : శ్రీ కళా వేంకట దీక్షితులు

పురస్కార గ్రహీత :



**శ్రీ తాడిగిరి పోతరాజు**
*(కోతుల నడుమ; కరీంనగర్ జిల్లా)*

ముఖ్యోపన్యాసకులు : శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య
సమన్వయకర్త : శ్రీ కవన శర్మ

అందరూ ఆహ్వానితులే!

సంపుటి : 8
సంచిక : 4
జూలై : 2008

188

పేజీలు : 100
వెల : రూ. 20/-

ఇంటింటి పత్రిక

ముఖచిత్రం : అన్నమయ్య పదలహరి    చిత్రకారుడు : బాలి

చిరునామా :1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500 044. ఫోన్ : (అ) : 2707 1500 (ఇ) : 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

ఎటు? ఎందుకు? - చావా శివకోటి 18
తీర్పు - అల్లాడ స్నేహలత 23
పన్నాగం - కె.వి. నాగేశ్వరరావు 31
కథాపీఠం కథ :: నెమిసిస్ - తాడిగిరి పోతరాజు 34
కోరిక - డి.ఆర్. ఇంద్ర 44
వెలుగు - యెన్నం ఉపేందర్ 48
ఆశ్రితులు - అరుణ నిష్ఠల 51
కథాప్రహేళిక కథ :: వేటగాళ్ళూ - వలలూ - కె.ఎన్. మల్లీశ్వరి 57
ఇదీ కథ - యమ్. హరా 62
చచ్చిపోయి బతికున్నవాడు = బతికుండీ చచ్చినవాడు - భాగవతుల రామారావు 68
ఆశాదీపాలు - కవితాశేఖర్ 88
చూపు - వి. రామలక్ష్మి 91

## ప్రత్యేక రచన

లేహ్‌లో నా అనుభవాలు - కె. రజని 86

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 11
సాహితీ వైద్యం - వసుంధర 74

## సీరియల్ రచనలు

మెలికల మరులు - ఎలక్ట్రాన్ 123
రాణీగారి కథలు - సలీం 82
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 97

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ముఖచిత్రం : అన్నమయ్య పదలహరి



**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్

1-2-559/సి, మొదటి అంతస్థు,

నల్లకుంట, హైదరాబాద్-44

ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

**వై. వి. యన్. ఆర్. యన్. తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**'మాయాబజార్'** సినిమాకి పనిచేసిన శ్రీ సింగీతం శ్రీనివాసరావు, ఆ స్ఫూర్తితో, ఆ అనుబంధంతో 'ఘటోత్కచ' యానిమేషన్ సినిమా తీశారు. ఆనాటి 'మాయాబజార్' అభిమానులకు మాత్రమే కాకుండా ఈనాటి వీక్షకులను కూడా దృష్టిలో ఉంచుకుని అందరికీ అందుబాటులో ఉండేటట్లు చూశారు – చూపించారు. దీని మీద గత నెలలో 'ది హిందూ'లో ఒక సమగ్రమైన వ్యాసం వచ్చింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ రచనలను ఆదరించి అభిమానించేది గ్రాంథిక భాషాభిమానులేనన్న ఒక అపోహ సాహితీ ప్రపంచంలో ఉంది. కానీ ఆయన రచనలను ఎక్కువగా సామాన్య పాఠకులే 'కొని' చదువుతారన్నది సత్యనిరూపణ అయిన విషయం. దశాబ్దాలు మారుతున్న క్రమంలో వారి రచనలు అన్నీ అందరికీ అందుబాటులో లేకపోవడం జరిగింది. ఆ లోటు తీర్చడానికా అన్నట్టు వారి సమగ్ర సాహిత్య సర్వస్వం వెలువడింది. ఖరీదు వేల రూపాయల్లో ఉన్నా గ్రాంథిక భాషాభిమానులకే కాక సామాన్య పాఠకుల కూడా కొనుక్కునే అవకాశం కలిగింది. అనూహ్యమైన ఆదరణ సామాన్య పాఠకుల నుంచి లభ్యమైంది – భారీ ఖరీదును లెక్కచేయకుండా!

సినిమా క్లాసిక్స్ కానీండీ; భారతి, చందమామ లాంటి పత్రికలు కానీండి; లబ్ధప్రతిష్ఠులైన రచయితల రచనలు కానీండి; పొట్టి శ్రీరాములు, ప్రకాశం పంతులు లాంటి వ్యక్తులు కానీండి – యివన్నీ .... వీరంతా తెలుగుజాతి ఉమ్మడి సొత్తు – కాపీరైట్; లీగల్ హక్కులు ఎవరికి చెంది ఉన్నా కూడా!

గత జూలై 30న మనసు ఫౌండేషన్, బెంగుళూరు వారు 'మనసు' పెట్టి 'రాచకొండ రచనా సాగరం' ఆవిష్కరించారు. అనేకానేక కారణాల వల్ల, ఇబ్బందుల వల్ల చివరాఖరికి ఆ గ్రంథ ప్రతులు రెండు నెలల క్రితం అమ్మకానికి లభ్యమైనాయి. అలాంటి కారణాల వల్లే ఆ గ్రంథ ప్రతులు అనేక ఊళ్ళలో ఒక భావ సారూప్యత కలిగిన వ్యక్తుల ద్వారా మాత్రమే అమ్మించబడ్డాయి. దీనివల్ల ఆ గ్రంథం వెనుకటి రావిశాస్త్రి అభిమానుల షోకేసుల్లో మాత్రమే స్థానం సంపాదించుకుంది. ఎన్నో ముద్రణలు పొందిన 'అల్పజీవి'ని కొని ఆదరించిన సామాన్య పాఠక అల్పజీవులకు ఈ సమగ్ర గ్రంథం అందుబాటులోకి రాకుండా పోయింది.

ఈ గ్రంథ ప్రచురణకు పూనుకుని సాధ్యం చేసిన ప్రముఖులు మరో కోణం నుంచి – సామాన్య పాఠకుడి తరఫు నుంచి – ఆలోచించి దాన్ని అందరూ కొని చదువుకోవడానికి వీలుగా అందుబాటులో ఉంచాలన్నది – ఖరీదు ఎంతయినా సరే – మా సవినయ విన్నపం. వేడికోలు! ఈ ప్రయత్నంలో ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులు ఎదురుకావచ్చు. కానీ వాటిని ఎదుర్కొని అధిగమించగలిగే నేర్పూ, స్తోమతా, అకుంఠిత దీక్షా ఈ 'టీమ్'కు ఉన్నాయన్నది మా విశ్వాసం!

శాయి **188**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



పేర్ల చివర 'యస్' తగిలించుకొనో, మాటల్లో సెక్యులరిజంని నిత్యం స్మరిస్తూనో కనిపిస్తున్న రాజకీయాలు కుళ్లిపోయాయి గాని మనుష్యులు, సమాజం ఆరోగ్యంగానే ఉన్నాయని తెలియజేస్తూ ఆనందం కలిగిస్తున్న 'రాణీ సలీం కథల'ను వ్రాస్తున్న సలీంగార్ని వేస్తున్న 'రచన'ని అభినందిస్తున్నాను. మంచిని మెచ్చుకోని నిర్లిప్తత మనకుండరాదని నమ్ముతూ...

*– కవనశర్మ (బెంగుళూరు)*

'బౌండరీ రచయిత' అనే నా రచనను అచ్చులో చూసుకుని బౌండరీ కొట్టినంత ఆనందపడ్డాను. ఆ వ్యాసం పంపించి చాలా కాలమయింది. బహుశా అది ప్రచురణకు తగినది కాదు అని సంపాదకులు భావించి ఉండవచ్చును అని దాని సంగతే మరిచి పోయాను. దానిని ప్రచురించినందులకు మీకు నా కృతజ్ఞతలు. అచ్చులో చదివితే బాగున్నట్లే తోచింది. సరే. దాని సంగతలా ఉంచండి.

నేను ఈ సంవత్సరం చందా పంపడం మరచిపోయాననుకొని ఇటీవల అనగా తేది:13.5.2008 దీని 3402 నెంబరు కల మనియార్డు దారా మరల ఒక సంవత్సర చందా పంపడం జరిగింది. దానిని మీరు కొత్త చందాగా భావించి 4017 నెంబరు ఇచ్చారు. నా చందా నెంబరు 0683. అందు చేత నాకు ఈ నెల 2 కాపీలు వచ్చాయి. కావున దయచేసి నా 4017 చందాను కేన్సిలు చెయ్యండి. దానిని నా 0683 చందాకు పొడిగింపుగా భావించండి. జూన్ 2008 నెలో వచ్చిన నా వ్యాసానికి మీరు పంపిన కాంప్లిమెంటరీ కాపీగా దీనిని భావించండి.

*– కణుగుల వేంకటరావు(శ్రీకాకుళం)*

*(మీరు పంపిన సంవత్సర చందా పద్ధతి ప్రకారం మీ పొడిగింపు చందాగా జమ అవుతుంది. 4017 నెంబరు మీద మీకు అదిన కాపీ రచయిత కాంప్లిమెంటరీ కాపీ. చందాదారులైన రచయితలకి కూడా కాంప్లిమెంటరీ కాపీ పంపడం మా ఆన వాయితీ! – సం॥)*

2008 జూన్ 'రచన' – కథల నాణ్యత దృష్ట్యా ఇది ప్రత్యేక సంచిక అనిపించింది. రచయితలకు, మీకు అభినందనలు.

కాకతాళీయమో, ప్రయత్నపూర్వకమో కాని సంతానపు విలువ ఏకసూత్రతగా వున్న కథలు ఒకే సంచికలో ప్రచురితమవడం విశేషం. చిన్ని, పున్నమి చందురుడు రచయితలకు అభినందనలు. శ్రీ సలీంగారి కథలు మొదటి నుంచీ కూడా విలక్షణంగా బాగుంటున్నాయి. ఈ నెల ప్రచురితమైన ఒక అబద్ధము, అంటరాని వాళ్ళు కథలలో కథా విషయం పరిమితులకు లొంగనిది. వాటిని తగిన పరిమాణంలో తన కథన నైపుణ్యంతో విజయవంతమైన కథలుగా వ్రాసేరు. రచయితకు నమస్కారములు. 'పుపొలు' కథకు వేసిన బొమ్మ కథనంతా సూచిస్తూ తగినట్లు బాగుంది. పుత్రోత్సాహం, పావురం, అనుబంధము కథలు తల్లిదండ్రులు, పిల్లలు విషయంగా కలిగిన వేర్వేరు కోణాల కథలు వెరసి 'రచన' అమూల్యంగా వుంది.

*– కే.వేం. విజయలక్ష్మి (బెంగుళూరు)*

కథల వేదికగా రూపుదిద్దుకుంటున్న మన మాసపత్రిక 'రచన'లో రెండు కథలకు రూ.558/-లు చొప్పున మంచి కథలకు పురస్కారాలను అందించగలగడం నిజంగా విశేషం. ప్రచురితమైన కథలు రెండు ఎంచుకుని బహుమతినందచేసేకన్నా చేసిన ఓ సంచికలో ఓ కథకు ఇచ్చి మరుసటి సంచికలో 3 కథలు బాగుంటే ఇచ్చినా కథలను ప్రోత్సహించిన వారుగా బహుమతి మొత్తాన్ని సద్వినియోగపరిచే పత్రికగా 'రచన' రూపుదిద్దుకుంటుంది.

*–రావెల పురుషోత్తమరావు (గుంటూరు)*

మన పత్రికలోని కార్టూన్లు చాలా చప్పగా ఉంటున్నాయి. అందుకని ప్రతి నెలా (నాకు వీలున్నంత కాలం) నెల నెలా ఒక ఉత్తమ కార్టూన్‌కు 100 రూపాయలు మీ ద్వారా అందజేయాలని ఉంది. ఇది చిన్న మొత్తమే అయినా భవిష్యత్తులో మరెవరైనా ఇలా ప్రోత్సహిస్తూ మరిన్ని మంచి కార్టూన్లు 'రచన'లో వచ్చే అవకాశం ఉంటుందని ఆశిస్తూ ఈ పైకం ఏ రకంగా మీకు పంపాలో ఈ పథకం ఎలా వుంటుందో, ఎలా వుండాలో నిర్ణయించగలరు.

*– టి.యస్. కళాధర్ (గుంతకల్లు)*

*(ఇలాంటి సూచనలే మరికొన్ని మాకు అందేయి. వాటి గురించి సమగ్రమైన విధి విధానం రూపొందించాలనే ఆలోచనలో ఉన్నాము. మీ సూచన మంచిదే! ప్రతి సంచికలోనూ మీకు నచ్చిన కార్టూన్ ఎంపిక చేసి ఆ చిత్రకారునికి నేరుగా మీరే బహుమతి మొత్తాన్ని ఎం.ఓ. ద్వారా పంపండి. నాలుగు నెలల కొకసారి బహుమతి పొందిన కార్టూన్స్ వివరాలు ప్రకటించగలం. కార్టూనిస్టుల చిరునామాలు మీకు అందజేయడం జరుగు తుంది. మీ ప్రయత్నం 'నాణ్యత'ను పెంచగల వని ఆశిద్దాం! – సం॥)*

'ఎన్నిక(ల)ల ఆనందహేల' ముఖచిత్రంతో జూన్ మాసం 'రచన' ఇంటింటిపత్రిక

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జూన్ '08 'రచన'లో ప్రచురింపబడిన – **మన్నిస్తావు కదూ! :: మోదుకూరి జతీంద్ర శర్మ; పుత్రోత్సాహం :: అనిసెట్టి శ్రీధర్** కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

చాలా రోజుల తరువాత చూసాను. పత్రికలో చక్కనైన కథలతోపాటు కార్టూన్లకూ సముచితమైన స్థానం ఇవ్వడం ముదావహమైన విషయం. అలాగే "పాతరచన"లు పొందే విధానాన్ని ప్రకటించడం 'రచన' చాలా పత్రికలకు, ఆదర్శంగా నిలిచింది. 'రచన' పత్రిక చివరి అట్ట ముఖచిత్రంగానైనా రచయిత్రి, రచయితల ఫోటోలను, నిండుగా ప్రచురిస్తే సాహితీ ప్రియులకు ఆనందంగా ఉంటుంది. పోటీ శీర్షికలలో 'పజిలింగ్ పజిల్' పూరిస్తుంటే ఎంతో బ్రహ్మానంద భరితులమయ్యాం! భావగర్భితమైన ఒక కవితకు ప్రతీవారం ఓ పేజీ కేటాయించండి. పేజీల నాణ్యతకు జాగారుకత వహించండి... అభిమానంగా...

*– నేమాన సుభాష్‌చంద్రబోస్*
*(శ్రీకాకుళం టౌన్)*

జూన్ 2008 'రచన'ను డా.భార్గవీరావు గారికి అంకితమివ్వడం అభినందనీయం. వారి ఫోటోను ముఖచిత్రంగా ప్రచురించి ఉంటే మరింత నిండుగా ఉండి వుండేది 'రచన'. సృజనకారులను గుర్తించుకునే సంస్కృతి కొరవడి పోతున్నది. అట్టహాసాలనూ, ఆర్భాటాలనూ, స్వప్రచారాలనూ బట్టి అర్హత లేని రాళ్ళు కూడా పూజింపబడే రోజులొచ్చేస్తున్నాయి. డా. భార్గవీరావు మరణం తదుపరి కొన్ని రోజుల పాటు సాహితీ విశేషాలనందించే పత్రికలనూ, పేపర్లనూ తిరగేసి మరగేసి నిస్పృహ చెందిన మాకు మీ అంకితం ఒకింత ఊరట నివ్వగలిగింది. మీకు హృదయపూర్వక అభినందనలు. ఆధునిక సామితీ బ్రహ్మర్షి ఆర్.ఎస్. సుదర్శనంగారు మరణించినప్పుడే పెద్దగా స్పందన లభించ లేదు. ఇన్నేళ్ళయ్యాక ఇప్పుడిప్పుడు వారి పనులను గూర్చిన కదలిక కన్పిస్తున్నది... అక్కడక్కడ...

కొన్ని విషయాలను గూర్చి ఆలోచిస్తే కొద్ది పాటి బాధ తప్ప మరేముండదు.

*– టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)*

దయచేసి 'రచన'లో ఈ శీర్షికలు కూడా ప్రవేశపెట్టమని మనవి. (1) తెలుగు సామెతలు వేయటం. (2) రచయితల పరిచయం: గత వంద సంవత్సరాల కాలంలోని వేలాది మంది రచయితల జీవిత విశేషాలను క్లుప్తంగా, వారి విశిష్ట రచనలను పేర్కొంటూ ప్రతి సంచికలోనూ కొంతమంది గురించి వ్రాయటం. (3) తెలుగు సాహిత్యంలో కీలకమైన మలుపు(ల)ను తిప్పిన రచనల గురించిన పరిచయం చేయటం (ఇటువంటివి కొన్ని వేలు ఉన్నాయి) (4) నిఘంటువులు : తెలుగు నిఘంటువులను తయారు చేసిన వారి గురించి, నిఘంటువుల ప్రాధాన్యత గురించిన వ్యాసాలు వేయటం. (5) సినిమాలోని ఉత్తమమైన పాటలు, సంభాషణలు, పాఠకులు వ్రాసి పంపగా వేయటం (6) గొప్ప నాటకాల గురించిన పరిచయాలు. (7) వివిధ లలితకళలలో భాష, సంస్కృతి, సాహిత్యం గురించిన పరిశీలనలు (8) తెలుగు భాష, చరిత్ర, భవిష్యత్తు గురించిన రచనలు (9) పత్రికలు, నిర్వహణ గురించిన అవగాహనను పాఠకులకు కలిగించటం. (10) సాహితీవేత్తల ఛలోక్తులు వంటివి వేయడం (11) తెలుగు వ్యాకరణం గురించిన ప్రాథమిక అవగాహనను పాఠకులకు కలిగించటం. (12) తెలుగులో తురక, హిందీ, ఇంగ్లీషు మాటలదే రాజ్యం అయింది. భాషకి స్వచ్ఛత అవసరం కాబట్టి ఈ విషయంలో తగిన అవగాహనను కలిగించటం.దయచేసి పరిశీలించగలరు.

*– ఎస్. మధుసూదనరావు (హైదరాబాద్)*

*(మీ సూచనలు పరిశీలించాలాంటేనే భారీ పెట్టుబడి కలిగిన ప్రచురణ సంస్థ ప్రారంభించాలి మరి! – సం॥)*

మార్చి 2008 సంచికలో వసుంధర గారు ముందుమాటలో మన దేశ రాజకీయాలను గురించి చక్కగా అభివర్ణించారు. ముఖ్యంగా ప్రాంతం రాజకీయ నాయకులు వేదిక నెక్కినా వారి ఉనికి గురించి భాష మురికి, అని అది అంటకుండా మనం మన భాషను ప్రేమిస్తే భాష పరిమళాన్ని ఆస్వాదిస్తామని చాలా చక్కగా వ్రాశారు. ఇంతకు మునుపు ఏ సంచికలోనో గుర్తు లేదు. అమితాబచ్చన్ తిరుమలలో లక్షలకు లక్షలు విరాళాలు ప్రకటించడం గురించి రాస్తూ ఎందుకు అలా హుండీలలో వేస్తారో అని ఆవేదన చెందారు. అప్పుడే నేను వ్రాయాలను కొని అశ్రద్ధ చేశాను. నాకూ అర్థం కాదు. కోట్ల కొలది డబ్బు ఎందుకు అలా వేస్తారని. కనీసం వాళ్ళ దగ్గరపని చేసే ఉద్యోగస్తులకు ఇండ్లు, చదువులు, ఆరోగ్యం కొరకు కొంతైనా ఖర్చు పెట్టవచ్చుగదా. మరల అందరు నీతులు చెప్తారు. మానవ సేవే మాధవ సేవ అని ఆచరించరు. వసుంధరగారికి అభినందనలు. వారిని నేనొక్కసారి త్యాగరాయ గానసభలో రామలక్ష్మిగారికి అవార్డు వచ్చినప్పుడు కలిశాను. నా పేరు కూడా వసుంధర అని చెప్పాను. మీరు, వసుంధర గారు 'రచన'ను ఇంకా ఇంకా ప్రాముఖ్యంలోకి తేవాలని కోరుకుంటూ ఒక పాఠకురాలిని మాత్రమే.

*– యస్. వసుంధర (హైదరాబాద్)*

'రచన'కు హైలైట్ 'పజిలింగ్ పజిల్' డా. ఎన్. సురేంద్రగారికి హేట్సాఫ్ – అన్ని క్లూలు చాలా నిగూఢంగా, ఆసక్తికరంగా, బాగా బుర్రని పదును పెట్టేవిగా వున్నాయి. ముఖ్యంగా 23 నిలువు, 32 అడ్డం యిలాంటివి చాలా ఇంట్రస్ట్‌గా వున్నాయి. వారు చెప్పినట్లు సాధారణ ఆధారాన్ని ఇటాలిక్ టైప్‌లో ముద్రించలేదే! మొత్తానికి ఈసారి పజిలింగ్ పజిల్ పూర్తి చేయడం మంచి కాలక్షేపం అయింది.

'రచన' పుస్తకం చందాదారులకు అందటం చాలా లేట్ అవుతోంది. ఇదివరకు షాపులో దొరకటం కష్టంగా ఉండి, 1 తేదీ నుండి రోజూ తిరిగితే 10వ తేదీ లాగ వచ్చేది. సరే చందా కడితే 2, 3 తేదీల్లో యింటి కొస్తుందని గత సంవత్సరం నుండి చందా కడుతున్నాను. జూన్ నెల 'రచన' మాకు 9.6.08 అందింది. 8 వరకు చూసి వుండలేక బజార్లో ఒక పుస్తకం కొనేశాను. ఇలాగ ఒక్కో నెలలో రెండేసి పుస్తకాలకు అవుతుంది. ఇది మీ తప్పు అనడంలేదు సుమండీ! తపాలా శాఖ వారి మహిమ. మనం ఏం చేయలేము.

*– కె. రమణమ్మ (విశాఖ)*

*(సంచికలు ప్రతీ నెలా ఒకటి లేదా రెండవ తారీకున బల్క్ మెయిల్ సర్వీస్‌లో పోస్టు చేయబడతాయి. ఈ నెల చాలా ఊళ్ళకు ఆలస్యంగా అందినట్లు తెలియవచ్చింది. కారణం 'ఎర్రపెట్టె' వారికే ఎరుక?! – సం॥)*

❖


**మీ ఊళ్లో**

**రచన ఇంటింటిపత్రిక**

**దొరకడం లేదా?**

**తరణోపాయం?**

**చందాదారులుగా**

**చేరడమే!**

## 2008 రాచకొండ రచనా పురస్కార గ్రహీత సరికొత్త కథ



# వాడిగిరి పోతరాజు

కథాపీఠం

> *బలప్రయోగానికి దిగే మనిషి బుద్ధిహీనుడు. బలమొక్కటే పరిగణిస్తే మనిషి ఈ సృష్టిలోని ప్రాణులన్నింటి లోకీ బలహీనుడు - వసుంధర*

"కర కర" పొద్దు పొడిచింది.

కొండలు - గుట్టల మధ్యన. గుట్టల మధ్య పెనుబండలు. బండల మధ్య మధ్యన ఎర్రని మట్టి. ఆ మట్టిల పుట్టి ఆకాశం వైపు చొచ్చుకుపోతున్న టేకు చెట్లు - వెదురు దుబ్బులు. శిశిరంలో ఆకులు కోల్పోయి నగ్నంగా నిలబడిన ఆ చెట్లు వాన చినుకు కోసం అల్లల్లాడుతున్నాయి. బండలపై బడిన మంచు బిందువులను సూర్యకిరణాలు ఆవురావురుమంటూ నాకిపారేస్తున్నాయి.

బండ - బరుపు బండ - గుట్టల గుండెల్లో పుట్టి లోయలోకి జారిపోయిన పెద్ద పెనుబండ. లోయలో తన రేగడి భూమి. ఆ భూమిలో పది ఎకరాల మొక్క జొన్న పెరదు. బండపై నుండి ఒక్కొక్క అడుగు జాగ్రత్తగా వేస్తూ లోయలోకి దిగాడు - మల్లారెడ్డి పటేల్.

"ఎగిలివారంగా వచ్చినావు- వారీ, కొమురయ్యా... ఇంకా కాలువ సాగలేదేం దిరా?"

"కరెంటుంటేనా?... పారియ్యటానికి. స్టార్టర్ కాడ బుగ్గ (బల్బు) వంక సూసు కుంటూ కూసున్నా!.... కరెంటు వత్తాంది... పోతాంది... కరెంటు నిలబడితే గదా?" ... పాలేరు జవాబు.

"అంతేనా?... దిక్కుమాలిన కరెంటు. సిటీ లోపల పట్టపగలు ఉన్నట్టే రాత్రంతా ఎలుగు. మన గోష పట్టించుకునే నాధుడే లేడు.... ఎగసాయదారులు బాగుపడే రోజులు ఎన్నడొస్తాయో ఈ దేశంలో.... ఆఁ ....ఆఁ... వచ్చింది.... బుగ్గ ఎలిగింది... స్టార్టర్ ఒత్తు!... జెప్పున ఒత్తురా... త్రీఫేస్ కరెంటు తీసేసే యాల్లవుతాంది.. ఇప్పుడు పోతే మల్లా నడిరేత్రి ఒంటి గంటకు... మోటర్ ఆన్ చెయ్యి. ఇయ్యాల ఆదివారం... టైం మారతది ఈ రోజు నుండి...." అంటూ తడి తిరగవలసిన కాలువగుండా నడవ సాగాడు... డెలివరీ గొట్టంపై చూపు నిలిపి.

బొఁయ్ మని శబ్దం.... గజగజమని ఒణుకుతున్న ఖాళీ పైప్.

"బంద్ చెయ్ - బంద్ చెయ్యి.... మోటర్ మాడిపోతది. నీళ్ళు దిగిపోయినట్టు న్నయ్. పుట్‌బాల్ నీళ్ళు కొస్తున్నట్టు లేదు... ఇగ్గో, పెండసూడు... పెండ కలిపి నీళ్ళు పొయ్యి, నీళ్ళు దిగిపోకుండ...." పటేల్ గొంతు నుండి సూచనలు.

"పెండ ఇప్పుడెక్కడ దొరకాలె?... మల్లా ఇంటి ముఖానపోయి రావల్సిందే"... బావి లోపల నుండి పైకొచ్చిన పాలేరు సమాధానం.

"గట్టు పంటి సూడు... నిన్న ఎడ్లు గట్టు పంటి మేసినయి..."

"గట్టు పంటి పెట్టిన, ఆ పెండకల్లు నిన్ననే చేలో జిమ్మిన... ఇంటికి బోయి పెండతెచ్చే సరికి నువ్వు బక్కెట్టుతో నీళ్ళు తోడి గోళెం నింపు పటేలా!... పైపులో నీళ్ళు పోయటానికి... నేనిప్పుడే... నేను ఇక్కడు న్నట్టుగానే అస్తా...."

"గోళెంలోసుత నీళ్ళు లేవా?.."... పటేల్ కంఠంలో అసహనం.



"అడవి జీవులు.... సుక్క మిగల్చకొండ పీల్చి పారేసినయి... పాపం! తాగటానికి సుక్క నీల్లు దొరక్క అల్లాడిపోతున్నాయి.... మూగజీవులు... మూడేళ్ళ నుండి వానలు లేక... వాగులూ వంకలూ అన్నీ ఎండిపోయినయి... లారీలలో ట్రాక్టర్లలో ఇసుక నింపి సిటీకి జారగొట్టటం మూలంగా చెలమలన్నీ ఎండిపోయినాయి. అన్నీ గోతులు, గోతులు. వాటి సుట్టూ పిచ్చి తుమ్మలు...కంపచెట్లు, ముల్లూ ముసురు.

"నోరు లేని మూగ జీవులు నాలుక ఎండిపోయి, బావులు వెతుక్కోంటూ... మన పల్లెల మీద పడుతున్నాయి. నక్కలు – తోడేళ్ళు – కోంఢ్రీసుగాళ్ళు... జిట్ట పులులు.. అన్నీ నీటికి అలమటించిపోతున్నాయి. పటేలా!

"నీలు తాగిపోతే సరి... నీలు తాగిన జంతువులు మన మొక్కజొన్న కంకులకు ఎసరు పెడితే ఎట్టారో?... పాపం ... గీపమని మనం వాటిపై దయ సూపిస్తే, మనపై దయ సూపించే నాదుడేడీ?... పో... పో... జల్దీ ఇంటికిపోయి పెండ తీసుకొరా... నేను గోళెంలో నీలు తోడి పోస్తా... జల్దిపో... నీయవ్వ... కరెంటు పీకిందంటే గోస గోస... నేనటుపోయి ఎన్నిసాళ్ళు ఇంకా తడపాలో చూసివత్తా నేను.... ఉరుకు... ఉరుకరా..." పటేల్ గొంతులో హుకుమ్.

ఉరుకులాంటి నడకతో ఊరు ముఖాన నడిచిండు – పాలేరు.

పెరటి వంక చూడసాగాడు – పటేల్.

పచ్చగా పసర్లు కక్కుతూన్న మొక్కజొన్న. లేతపొద్దు. ఆ లేత కిరణాల కాంతిలో మరింత మిసమిసలాడుతోంది..... కంటికి ఇంపుగా.

సుంచులు తొడుగుతూన్న మొక్కజొన్న.

ఉదయం ప్రార్థనాగీతాలాపనకు ముందు పచ్చని గౌన్లు ధరించి ఒకరి వెనుక మరొకరు నిలబడిన ఆడపిల్లల్లా మొక్కజొన్న కర్రలు... లైన్లు... లైన్లుగా... అడ్డంగా, నిలువుగా.. తలలపై ఆడపిల్లలు కట్టుకున్న తెల్లని రిబ్బన్లలా మొక్కజొన్న సంచులు.

కర్రల మధ్యలో మూరెడు – మూరెడు కంకులు... కంగారు పొట్టలో కూర్చుని తొంగి చూసే చిన్న చిన్న కూనల్లాగ.

తెల్లటి పీసు, ఎర్రగా రంగు మారింది. అంటే కంకి ముదిరినట్టే.... కంకులు పాలు బోసుకుంటున్నాయి... అనుమానం ఎందుకు? బూరు తీసి చూస్తే సరి... ఆర్నీయవ్వ... ఎంత ముద్దుగా ఉన్నయి గింజలు.. చిన్న పిల్లల పాల పండ్లలాగ... ముగ్గులోని సుక్కల్లాగా వరసలు.... లైన్లు.. పాలు బట్టినట్టేనా?.. గిల్లిసూస్తే సరి. అగ్గో పాలు... పాలు పాలు జిమ్మని చిందుతున్నాయి."

పాలు అంటుకున్న తడివేలును నోట్లో పెట్టుకొని చీకాడు. తనలో తాను మాట్లాడుకోసాగాడు.

"ఈ తడితో ఆఖరు... లాస్ట్ తడి... గింజ గట్టిపడాలంటే ఇంకాక ఒక తడి తిరగాల్సి వస్తాది. కానీ బావిలో నీళ్ళు సాలటం లేదు. అక్కడెక్కడో పాతాళ లోకంలో.... ఏడు కొలల క్రింద నీళ్ళు. రోజూ పదిసాళ్ళకన్న ఎక్కువ పారటం లేదు. పారకం తుగివస్తే, చెల్క మొత్తం వారం రోజుల్లో తడి తిరుగుద్ది.

**కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!**

ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు. 1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించడానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీపత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయడం వంటి నిబంధనలు మామూలే!

మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!

– సంపాదకుడు

కానీ నీళ్ళేవి?.. నీళ్ళుంటే కరెంటుండదు. కరెంటుంటే బావిలో నీళ్ళుండవు. ఈ సందులో ... ఒక్క వాన కురిస్తే బాగుద్ను... ఆంధ్రాలో తుపాను లేస్తే గానీ మనకు వాన బడదు. మొన్నటి వాయిగుండం అక్కడ మూడు రోజులు 'ఇయ్యరమయ్యర' సంపి తెలం గాణం ముఖాన తేలిపోయిందని 'టీవీ'లో సెప్పింద్రుగానీ... ఇటు వంగాల్సిన వాన గటు అయిదరాబాదు ముఖాన పోయిం దంట... ఉప్పల్ కాడి నుండి మొదలుపెట్టి సికిందరాబాద్ రైలుటేషన్ దాకా ఒకటే వానంట. అక్కడ వానకు మోరీలు పట్టక వరద నీరు రోడ్డుపైకి పారితే... మోటార్లు, బస్సులు.. లారీలు ఎక్కడివక్కడే గంటసేపు ఆగిపోయినయ్యంట... సిత్రం... అక్కడ ఏం పైరులు ఎండిపోతున్నాయనో అక్కడ వాన... పెండకోసం పోయినోడు అటే పోయిండు.".

నుదుటిపై చెయ్యి అడ్డం పెట్టుకొని కొండలవైపు తేరిపార చూడసాగాడు.

అడవిలోని కాలి బాటలు, ఎర్రని దుమ్ముతో బండి బాటలు... గుట్టలను చీలుస్తున్నాయి.

బళ్ళ బాటలకు ఇరువైపులా మోదుకు చెట్లు. గుట్టల గుండెల నుండి తన్నుకొచ్చిన అడవి బిడ్డలు – మోదుగులు. బతుకుపై ఆశ చావని మొండి బతుకల్లా ఆలనా పాలనా లేని మోదుగులు – పువ్వులతో విరగబూసిన మోదుగులు.

వసంత రుతువుకు స్వాగతం చెబుతూన్న ఎర్రెర్రని పువ్వులు – అడవి తల్లి ఆభరణాలు.

అందంగా
వికృతంగా
మౌనంగా
దీనంగా.. ఆనందంతో, అమాయకత్వంతో పగలబడి నవ్వుతూన్న ఎర్రని పూలు కొండలను గుట్టలను చుట్టి ఆకాశపుటంచుల వరకూ నెత్తురు కక్కుతూన్న అడవి బిడ్డలు. తెలంగాణా సాయుధ పోరాట అమరవీరుల ప్రతిరూపాలు.

ఒళ్ళు జలదరించింది ఒక్క క్షణం.

కాలిబాటపై మనిషి జాడ... లీలగా .. నెత్తిన తట్టపెట్టుకొన్న మనిషి.

గబగబా నీళ్ళు తోడి గోళం నింప సాగాడు... పటేల్.

❖ ❖ ❖

"ఒత్తుతున్నా, స్విచ్ఛ్" కరెంటు స్తంభం పక్కన నిలబడ్డ పటేల్.

"జర్ర ఆగుర్రి... జర్ర... జర్ర... గొట్టం లోని గాలి పూర్తిగా బయటికి పోలేదు. పూర్తిగా గాలి తియ్యకపోతే మోటర్ నీళ్ళు పోయ్యది... పోసిన నీళ్లు మల్లి దిగిపోతయి. మళ్ళీ పైపులో నీళ్ళు పొయ్యాలి. అంతా డబుల్ పని"... బావిలో నుండి పాలేరు కేక.

"పటేలా.. ఒత్తుండ్రీ.. .ఒత్తుండ్రీ..."

డెలివరీ పైపు నుండి చిమ్ముకొచ్చిన పాతాళగంగ. నీళ్ళు కాలువను తడప సాగాయి.

"నిన్నటి పారకం ఎన్నిసాళ్లు తిరిగిందో నేను చూసి వస్తా.. ఆ బాజు సాళ్ళన్నింటిలోకి నీరందిందో, లేదో, ఆ కొసదాకా తిరిగి చూసొస్తా... వారీ.. కొమురయ్యా... నీవ్వు బువ్వ చేతి ముఖాన ఇటు పారిస్తావుగా.. మరి" అంటూ ఇదివరకు పారించిన, ముద్దపదునున్న సాళ్ళలో నడువసాగాడు.

మొక్కజొన్న కర్రను ఒక చేతితో పట్టుకొని, ఇంకొక చేతితో కంకిపైన బూరు తీసి చూశాడు.

తాను అనుకున్నట్టే అయింది... ఆర్నీయవ్వ... నాలుగు రోజులకే కంకులు ముదిరినయి. పసుపు రంగు నుండి నారింజ రంగుకు మారినాయి. గింజలు బీగిసినయి. తెల్లటి పాల కంకులు. బంగారపు పూత పూసినట్లు ఉదయకాంతిలో మిలమిలలాడుతున్నయి. తినటానికి కమ్మ గుంటయి... లేత లేత కంకులు...

కంకులు ఇరుద్దామంటే చేతులు రావటం లేదు.

"కొమురయ్యా?... పార అక్కడ్నే బెట్టి పది పన్నెండు కంకులిరువు... ఇంటికి తీసుకెళ్దాం... పటేలమ్మ గారెలు కాల్చుద్ది. మొక్కజొన్న గారలు తిని చానాళ్ళయింది. ఇగ్గో అక్కడున్న నలి చెత్త – తంగెడు పారక కాడ కుప్పజేసి నాలుగు కంకులు కాల్చు... బుక్కదాం! తంపటిలో కాల్చిన కంకుల కున్న రుచి.. ఇంట్లో పొయ్యి మీద కాల్చిన వాటి కుండదు... ఇగ్గో అగ్గిపెట్టె" అంటూ విసిరే శాడు.

తంపిలో వేగిన కంకులు... కాలిన కంకులను మంట నుండి ఇవతలికి లాక్కొని తినసాగాడు.

"ఈ పక్క సరిగ్గా ఉడకలేదు.... ఆ నిప్పులో దీన్ని బొర్లించు..." అంటూ కంకులు బుక్కి, కాలువలో చేతులు కడిగి దోసిళ్ళతో నీళ్ళు తాగి నిటారుగా నిల బడ్డాడు. మీసాలలో ఇరుక్కున్న మసిని, గింజలను, పొట్టును దులుపుకున్నాడు.

"బేవ్" మని తేన్పు. చల్లని నీళ్ళతో ముఖం తడుపుకొని మీసాలు దువ్వుకొంటూ

# స్మృతి

## కిడాంబి రఘునాథ్ గారిని గురించి నాల్గు



ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టు దల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుతికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగుజ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతోపాటు పడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళా కారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయ వంతంగా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో వెగేశ్న పద్మావతి హేండీకేప్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొక రకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, జులై, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు - ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

---

మళ్ళీ పెరట్లోకి నడిచాడు.

"ఈ సాళ్ళల్లోని కర్రలు కింది రెండాకులు ఇంకా పచ్చగానే ఉన్నయి. అవి ఎండితేనే గానీ కంకులు ముదిరినట్టు కాదు. ఇంకా ఇత్తులు పట్టని బెండు... వీటికింకా రెండు తళ్ళు నీళ్ళు అక్కెర... ఇవి మరీ లేతలు...పోతే... ఆపైసాళ్ళు... అరెరె... ఇక్కడేంది?... అక్కడక్కడ గింజలు రాలిపడ్డాయి. సగం కొరికిన కంకులు.. కుక్కలా!... కుక్కలు గాదు... గుడ్డెలుగులా? గుడ్డెలుగులు గుట్ట దిగి ఇంత దూరం రావు... మరేం దబ్బా...? అడవి పందులా?.. ఈ ఆనవాలు"... బురదలోని అడుగు జాడలను పరీక్షగా చూశాడు.

"వారీ.... కొంరయ్యా... ఆ పని ఆపిగిటురా.. ఈ గిట్టల, అడుగు జాడలు సూడు... ఇవి గుడ్డెలుగులా?... అడవి పందులా.. చేనంత ఆగమాగం చేసినాయి.... ఈ మూలంతా పొట్టుపొట్టుగ తిని పారేసినయి..."

నేలపై రాలిన కంకులను చేతిలోకి తీసుకొని పరీక్షగా చూశాడు.

"పటేలా!... ఇవి అడవి పందులే... ఇంక అనుమానం లేదు" బురదపై గిట్టల ఆనవాళ్ళను అంచనా వేశాడు.. పాలేరు.

"మరి పందులు చేలోకి రాకుండా ఉపాయం చెప్పు... జర్ర...."

"ఉపాయమంటే... సందె సీకట్లు కమ్ముకోకముందే, ఒక బుక్క బువ్వ తిని మంచెపై కూసోవాలి. సీకటి పడినాంక తాంబూలపు పళ్ళాలు, పాత రేకు డబ్బాలు కొట్టుకుంటూ 'గలగల'... మని సప్పుడు సెయ్యాలి... ఆ సప్పుడుకు బయపడి అవి మన చెల్కముఖాన రాకుండా పోతయి... వరసగా నాలుగు రోజులు, డబ్బాలు కొడితే మనుషుల అలికిడికి అవి అడవిలోకి తిరిగెళ్ళిపోతయ్యి..."

అతను మాటలు ముగించకముందే ఆవేశంతో అడ్డు తగిలాడు పటేల్.

"బోడి సలహా... ఏడ్డిగాడిది... తాంబూలపు పళ్ళాలు... పాతరేకు డబ్బాలు.. కొప్పెరలు.. చెంబులూ, తపాలలూ, కొట్టుకుంటూ కూసోమంటావ్... వహ్వా... ఏం తెలివిరా నీది...! వేస్టు ముచ్చటలు చెప్పటానికి నీ తరువాతనేరా!... ఎవ్వరైనా...."

"గంతే బాంచను. నాకు తోచింది సెప్పిన... అంతకన్న పెద్ద పెద్ద ఉపాయాలూ, తపాయాలూ మీలాంటి పెద్దోల్ల కెరిక... నేనెంత?.... నా అయిషత్ ఎంత?.. చదువు శాత్రం తెలియనోన్ని..." వినయంగా చేతులు కట్టుకున్నాడు.

"అందుకనేరా.... మీలాంటి వాళ్ళు డెవలప్ కారు... మనం వరంగల్ పోయి లారీలకు కట్టే ప్లాస్టిక్ తాడు కొనుక్కొచ్చి ఎరుకల వాళ్ళతో వలలు అల్లించాలి. కాలు పెట్టినా, మూతి బెట్టినా ఉచ్చు బిగిసిపోయి గిలగిలా కొట్టుకోని కిందబడిపోతాయి...." ఆలోచనల ఉధృతిని తట్టుకోలేనట్టుగా

***(మిగతా భాగం పత్రికలో చదవండి)***

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.

# పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| | బైండ్ నెం | సంచికలు | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.


## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
**12 సంచికలకు**
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు**
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..........................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..........................................................
..........................................................................................
..........................................................................................
ఫోన్ నెం. : పిన్ [ | | | | | ]

Sub. Code No. [ ]
Amount Rs..................................................................
D.D/Cheque/M.O. No : ......................... Date.................
To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :
Date : Siganture

ఇంటింటిపత్రిక
**188**
**1-9-286/2/P**
**విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**

Your e-mail ID : ...............................................................